క్లుప్తంగా

మోడల్‌స్కూల్‌కు విరాళం



నర్మెట: గతేడాది కురిసిన వర్షాలకు స్థానిక మోడల్ స్కూల్‌లో విద్యుత్ వ్యవస్థ ఛిన్నాభిన్నమైంది. విషయాన్ని అధ్యాపకుల ద్వారా తెలుసుకున్న నిస్వార్థ ఫౌండేషన్ నిర్వాహకులు మేడ శివరామకృష్ణ, పుప్పాల దినేష్ బాబు తదితరులు మరమ్మతుల నిమిత్తం రూ. 73,064 గురువారం ప్రిన్సిపాల్ టి. శరత్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంను కలిసిన బెలిదె వెంకన్న



స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్నగుప్తా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి గురువారం హైదరాబాద్‌లో సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు తథ్యమని, ఆమె గెలుపే లక్ష్యంగా అందరం కంకణబద్ధులై పనిచేస్తామన్నారు.

ఘనంగా ఇఫ్తార్



జనగామ రూరల్: ముస్లిం యూత్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని గిర్నిగడ్డలో న్యాయవాది జమాల్ షరీఫ్ ఇంటి వద్ద ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రరుషి పాల్గొని మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు సోదరభావంతో మెలగాలని అన్నారు. ఎండీ రఫీ, న్యాయవాదులు రవీందర్, వెంకటనర్సయ్య ఉన్నారు.

బైక్ అదుపు తప్పి ఒకరికి గాయాలు

చిల్పూరు : మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామ బస్‌స్టాప్ సమీపంలో గురువారం తెల్లవారుజామున పంది అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి కిందపడగా ఒకరికి తీవ్రంగా, ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. 108 వాహన సిబ్బంది ఈఎంటీ రాజేంద్రప్రసాద్, పైలట్ యాకయ్య తెలిపిన వివరాలు.. మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన ముమ్మిడి బ్రహ్మచారి తన భార్య సాత్విక, కుమారుడు దేవన్ష్, కూతురు చిట్టితో కలిసి గురువారం తెల్లవారుజామున బైక్ పై కాజీపేటలో శుభకార్యానికి వెళ్తున్నారు. కాగా,మండలంలోని వెంకటేశ్వరపల్లి బస్‌స్టేజీ సమీపంలోకి రాగానే రోడ్డు దాటుతున్న పంది చీకట్లో కనిపించక పోవడంతో దాన్ని ఢీకొని అదుపు తప్పి కిందపడ్డారు. దీంతో సాత్వికకు తీవ్ర గాయలు కాగా మిగతా ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా లక్ష్మి



రఘునాథపల్లి: కాంగ్రెస్ జిల్లా మహిళా కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిర పోరెడ్డి లక్ష్మిని నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, బడికె ఇందిర చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు లక్ష్మి అందుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో లక్ష్మి మాట్లాడుతూ శక్తి వంచన లేకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాటుపడతానన్నారు. జిల్లా వ్యాప్తంగా నూతన మహిళా కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుడతామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. ఈ నెల 6న తుక్కుగూడలో నిర్వహించే బహిరంగసభను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. తన నియమానికి సహకరించిన అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

బచ్చన్నపేట మండల మహిళా అధ్యక్షురాలిగా భాగ్యలక్ష్మి



బచ్చన్నపేట: కాంగ్రెస్ పార్టీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలుగా మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తనకు పదవి రావడానికి కృషి చేసిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.

పాలకుర్తి: దుబ్బతండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఆర్‌డీఓ పీడీ మొగులప్ప



జఫర్‌గఢ్: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీఓ వెంకన్న



కొడకండ్ల: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు



కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని అధికారులు అన్నారు. జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లోని గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం వారు ప్రారంభించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో డీఆర్‌డీఓ మొగులప్ప, అదనపు డీఆర్‌డీఓ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న, తహసీల్దార్లు పురం యుగేందర్, మహిపాల్ రెడ్డి, ఎంపీడీఓలు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



నర్మెట: వెల్దండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ మహిపాల్ రెడ్డి



లింగాలఘణపురం: సిరిపురంలో..



చిల్పూరులో..



రఘునాథపల్లి: గోవర్ధనగిరిలో ..



స్టేషన్‌ఘన్‌పూర్: విశ్వనాథపురంలో..

బీజేపీతోనే దేశాభివృద్ధి

రఘునాథపల్లి: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేశం యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని మండలగూడెంలో బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్ ఆధ్వర్యంలో ఇంటింటా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కరపత్రాలను ఓటర్లకు వివరిస్తూ వాటిని పంచారు. ఈ సందర్భంగా వెంకటేష్‌యాదవ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రధాని నరేంద్రమోదీ మూడో సారి ప్రధాని కావడం ఖాయమన్నారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నాయకులు గాదె ఉపేందర్, బొల్ల రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

'విగ్రహానికి ముసుగు వేసిన అధికారిని సస్పెండ్ చేయాలి'



జనగామ రూరల్: పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్ వద్ద ఉన్న బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి ముసుగు వేసిన అధికారిని సస్పెండ్ చేయాలని అంబేడ్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరుపోతుల పరశురామ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం విగ్రహ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. భాస్కర్, కృష్ణ, సతీష్, నిఖిల్, భిక్షపతి ఉన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ప్రతాప్‌రెడ్డి

తరిగొప్పుల: మండలంలోని అక్కరాజుపల్లి గ్రామంలో రెయిన్‌బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలవికాస సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను బాలవికాస సీనియర్ మేనేజర్ కందుల ప్రతాప్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు అంకం రాజు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా దాతలు ముందుకు వచ్చి శుద్ధజల కేంద్రం ఏర్పాటునకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.మాజీ సర్పంచ్ అమిరిశెట్టి వీరేందర్, నర్సింహులు, కందారపు సంపత్, కేశం రమేష్, విద్యాసాగర్ , అనూప్, హరిప్రసాద్, రాజ్‌కుమార్, తరుణ్, అక్తర్, బండ రాజు పాల్గొన్నారు.

సీఎం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం



సీఎం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న స్టేషన్‌ఘన్‌పూర్ ఎంపీపీ రేఖ



కొమ్మూరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన దాదాపు వెయ్యి మంది ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజవకర్గంలోని నలుగురు జెడ్పీటీసీలు, నలుగురు ఎంపీపీలతో పాటు పీఏసీఎస్ చైర్మన్లు, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్‌లు, వైస్‌ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ పలువురు బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు సీఎం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో జెడ్పీటీసీలు వంశీచందర్‌రెడ్డి(లింగాలఘనపురం), బొల్లం అజయ్(రఘునాధపల్లి), బేబీశ్రీనివాస్(జఫర్‌గఢ్), పిట్టల శ్రీలత సత్యనారాయణ(ధర్మసాగర్), ఎంపీపీలు సమ్మిరెడ్డి(వేలేరు), సరితాబాలరాజు(చిల్పూరు), కందుల రేఖగట్టయ్య(స్టేషన్‌ఘన్‌పూర్), సుదర్శన్ (చిల్పూరు) తదితర ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ తనపై విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానన్నారు.

కొమ్మూరి సమక్షంలో..

జనగామ : బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం డీసీసీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పట్టణ బీఆర్‌ఎస్ కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, పెంబర్తి మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులుగౌడ్, మిషనరీ సంస్థల ప్రతినిధి, బీఆర్‌ఎస్ నాయకులు బక్క ప్రవీణ్ కుమార్, తరిగొప్పుల మండలంలోని అక్కరాజు పల్లి మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్, చబీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు జొన్నగాని కిష్టయ్య, బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గొల్లపల్లి మల్లేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మల్లం శ్రీ శైలం ఉన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరా జ్‌యాదవ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, నాయకులు మేడ శ్రీనివాస్, కాంగ్రెస్ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కల్యాణి మల్లారెడ్డి, చెంచారపు బుచ్చిరెడ్డి, మాసపేట రవీందర్‌రెడ్డి, దిడిగ రమేష్, సామల పరమేష్ ఉన్నారు.

వడదెబ్బ నివారణకు ప్రత్యేక చర్యలు

రఘునాథపల్లి: ఎండల తీవ్రత నేపథ్యంలో వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మండలంలోని కోమల్ల వైద్యాధికారి మధుకర్‌యాదవ్ సిబ్బందికి సూచించారు. గురువారం పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎం, ఆశలకు వడదెబ్బ నుంచి రక్షించాలిన్న విదానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుకర్‌యాదవ్ మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ప్రయాణం చేసే వారు వడదెబ్బ బారిన పడకుండా వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలని, తరుచూ నీరు తాగాలన్నారు. వడదెబ్బ నివారణకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ నమ్రత, సీనారాణి, మోయిన్, ప్రభాకర్, ప్రమీల, జిలాని, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి

కొడకండ్ల: ఎండల దృష్ట్యా వడదెబ్బ బారిన పడకుండా ప్రతీ ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని తహసీల్దార్ అంజయ్య సూచించారు. మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ, ప్రభుత్వ కార్యాలయాల వద్ద వడదెబ్బ నివారణ వాల్‌పోస్టర్లను వైద్య శాఖ ఆధ్వర్యంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఎంపీడీఓ నాగశేషాద్రిసూరి, ప్రత్యేక అధికారి రవీందర్, వైద్యాధికారి హరికృష్ణ, డీటీ చంద్రమోహన్, ఎఈ హరికృష్ణ, సీహెచ్‌ఓ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



రఘునాథపల్లి: సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి మధుకర్‌యాదవ్



కొడకండ్ల: పోస్టర్‌ను ఆవిష్కరించిన తహసీల్దార్ అంజయ్య

పాలకుర్తి టౌన్: ఎండల దృష్ట్యా ప్రజలు వడదెబ్బ తగలకుండా నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ వెంకటేశం సూచించారు. ఈ మేరకు గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వడదెబ్బనుంచి రక్షించుకుందాం అనే వాల్‌పోస్టర్లను ఆయన అధికారులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఎంపీడీఓ రాములు, ఎస్సై సాయి ప్రసన్నకుమార్, వైద్యాధికారి రవికుమార్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



జనగామ రూరల్: దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన మాజీ సైనికుడు ఎస్ నరేందర్ కూతూరు వివాహానికి జిల్లా మాజీ సైనికుల సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం రూ.20 వేల సాయం అందజేశారు. పట్టణంలో జరిగిన వివాహ వేడుకలో రాష్ట్ర అధ్యక్షుడు మచార్ల భిక్షపతి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ప్రతి సైనికుడి కుమార్తె వివాహానికి సంఘం తరుపున ఆర్థికసాయం అందజేస్తామని ప్రకటించారు.

తిమ్మంపేటలో..

జఫర్‌గఢ్: మండలంలోని తిమ్మంపేట ఎస్సీ కాలనీకి చెందిన నాగరపు స్వీటి వివాహానికి జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్ రూ. 5 వేల ఆర్థికసాయం గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఇల్లందుల సంతోష్, యాదగిరి, తుల్ల కుమార్, నరహరి, తిరుపతి, షరీఫ్, భాస్కర్, ఎల్లయ్య, బన్నీ పాల్గొన్నారు.

'బాలయేసు' విద్యార్థులకు ర్యాంకులు



విద్యార్థులను అభినందిస్తున్న ఫాదర్ దిలీప్‌కుమార్

దేవరుప్పుల: మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థుల ప్రతిభకు యూసీఐఎంఓ ర్యాంకులు వరించాయి. యునిఫైడ్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్(యూసీఐఎంఓ) సంస్థ 16 దేశాల్లో గణిత, సైన్స్ విభాగాల్లో ప్రతిభావంతులను వెలికితీసే ఐఎస్‌ఓ 9001 సర్టిఫైడ్ సంస్థగా రాణిస్తోంది. ఇందులో భాగంగా 2023–24 సంవత్సరానికి గానూ దేశంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు గణిత, సైన్స్ విభాగాల్లో ప్రతిభను వెలికి తీసేందుకు 1,44,100 మందికి టాలెంట్ టెస్టులో అవకాశం కల్పించింది. ఈ టెస్టులో బాలయేసు హైస్కూల్‌కు చెందిన నాలుగో తరగతి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులు 30 మంది పాల్గొన్నారు. ఇందులో వేల్పుల శ్రీనిధి, నీరటి శరత్ చంద్ర, గుగులోత్ నిఖిల్‌చంద్, కొంగ సాత్విక, ఎలికట్టె స్నిగ్ధ, బుర్ర సృజన్, ధరావత్ చైతన్య, మచ్చ తేజ, బాకి అభిజ్ఞాన్, గంగాపురం శ్రీవాణి, ఐలబోయిన యశ్విన్ జాతీయ, రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. విద్యార్థుల ప్రతిభ పట్ల పాఠశాల యాజమాన్య హర్షం వ్యక్తం చేస్తూ గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఫాదర్ దిలీప్‌కుమార్, కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు ప్రశంసపత్రాలను అందించి అభినందించారు. ఉపాధ్యాయులు మదన్‌మోహబన్,ఖాజా, మహేష్, కృష్ణ, మాధవి,అనిత, ఉషశ్రీ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

కడియంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరగా ఘన్‌పూర్ డివిజన్ కేంద్రానికి చెందిన పార్టీ జిల్లా నాయకుడు కొలిపాక సతీష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు గురువారం కడియంను మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండలో శ్రీహరిని, కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు



కొడకండ్ల: వేసవిలో బాటసారులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మండల పరిషత్ సూపరింటెండెంట్, గ్రామ స్పెషలాఫీసర్ ఇందిర అన్నారు. పాకాల గ్రామ పంచాయతీ వద్ద జీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బయ్యన్న, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయంలో శ్రావణ నక్షత్ర హోమం

చిల్పూరు: చిల్పూరుగుట్ట బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో గురువారం శ్రావణ నక్షత్రం పురస్కరించుకుని స్వామివారి కల్యాణం, హోమం, పూజా కార్యక్రమాలను అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ లక్ష్మీప్రసన్న, సిబ్బంది రమేష్, వీరన్న, లక్ష్మి, మల్లికార్జున్ పాల్గొన్నారు.

పరామర్శ

దేవరుప్పుల: జనగామ–సూర్యాపేట రహదారి సింగరాజుపల్లి టోల్‌గేట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలై జనగామ ఏరియా ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న క్షతగాత్రులను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ గురువారం పరామర్శించారు. ప్రమాదంలో గాయపడిన దేవరుప్పులకు చెందిన దాసగాని దాసగాని రంజిత్ కుమార్, శివ, పాషా, భేటీ ప్రశాంత్, కారుపోతుల అజయ్, చింత సాయిలకు మెరుగైన చికిత్స కోసం వైద్యులతో మాట్లాడారు.

నీటి ఎద్దడి లేకుండా చూడాలి

బచ్చన్నపేట: గ్రామాల్లో ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చూడాలని సీపీఎం మండల కమిటీ సభ్యులు రామగళ్ల అశోక్ కోరారు. గురువారం మండలంలోని చిన్నరామన్‌చర్ల గ్రామంలో గ్రామశాఖ కార్యదర్శి సుధాకర్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో వేద పండితుల మంత్రోచ్ఛరణలు, మేళ తాళాలతో పద్మావతి, వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ముందుగా వేద పండితులు అబీ, వినయ్, సతీష్‌కుమార్‌ల మంత్రోచ్ఛరణాలతో నవగ్రహ పూజలు, కుంకుమ పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ లగిశెట్టి భిక్షపతి–రాజమణి, భజన మండలి తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు సిద్దేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ నియమించిన కమిటీలే ఉంటాయి..

చిల్పూరు: కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర నియమించిన గ్రామ కమిటీలే కొనసాగుతాయని పార్టీ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్, ఉపాధ్యక్షుడు పుట్ట కిరణ్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో గురువారం వారు మాట్లాడారు. ఇటీవల కృష్ణాజీగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడిగా సాదం రాజేందర్‌ను నియమించగా పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న సాదం గట్టయ్య పాత కమిటీనే కొనసాగుతుందని ప్రకటించడాన్ని నమ్మొద్దన్నారు. తొంటి సునీల్ తదితరులు ఉన్నారు.

బీజేపీ మండల కమిటీ ఎన్నిక

లింగాలఘణపురం: బీజేపీ మండల కమిటీని గురువారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు ప్రజ్ఞాపురం ఆంజనేయులు ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా చెట్టిపల్లి రవీందర్‌రెడ్డి, కేమిడి నాగరాజు, దాయ నగేస్, తాటి పాముల మల్లేశ్, నల్ల బాబు, ప్రధాన కార్యదర్శులుగా ఏదునూరి నాగరాజు, కొండబోయిన సంపత్, పగిడిపల్లి వెంకటేష్, కార్యదర్శుగా కొ గణేష్, ఎడ్ల వసంత్, ఇట్టబోయిన మహేందర్, బీజేవైఎం మండల అధ్యక్షుడిగా కొమ్మురాజుల సందీప్, బీసీ మోర్చా అధ్యక్షుడిగా డా.ఆనంద్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా మేడ శ్రీనివాసు, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా రాగం బాలరాజును నియమించారు.

సంక్షిప్తంగా

సైకిల్‌పై తిరుపతి చేరుకున్న ఐలేష్

పాలకుర్తి టౌన్: పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా యశస్వినిరెడ్డి గెలుపొందితే తీగారం గ్రామం నుంచి తిరుపతి వేంకటేశ్వర స్వామి ఆలయం వరకు సైకిల్ యాత్ర చేస్తానని ప్రకటించిన ఐలేష్ యాదవ్ వాగ్దానం పూర్తిచేశారు. గురువారం ఆయన తిరుపతి నుంచి మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి కోసం యశస్విని రెడ్డి కృషి చేస్తారని తెలిపారు.

'అరూరి' గెలుపునకు కృషి

చిల్పూరు: బీజేపీ వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపునకు కార్యకర్తలందరూ కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్ కోరారు. అరూరి రమేష్ పుట్టిన రోజును పురస్కరించుకుని గురువారం చిల్పూరు బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఏబీసీ జిల్లా అధ్యక్షుడు బాల్నె శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు ఊరడిరాజు, సాదం బీమయ్య, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: మాజీ ఎమ్మెల్యే, వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ జన్మదిన వేడుకలను బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణితో పాటు పండ్లను పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్‌గౌడ్, పార్టీ జిల్లా నాయకుడు బుర్ర తిరుపతిగౌడ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతల పూడ్చివేత



చిల్పూరు: మండలంలోని నష్కల్ గ్రామ బస్‌స్టేజీ నుంచి గ్రామంలోని రామాలయం వరకు రోడ్డుపై ఉన్న గుంతలను సొంత ఖర్చులతో నష్కల్–వంగాలపల్లి గ్రామాల ఎంపీటీసీ పాశం శిరీషసురేష్ గురువారం మొరంతో పూడ్పించారు. రామాలయం చైర్మన్ కోరుకొప్పుల హరికిషన్, కేరపాటి సాంబయ్య , శాగంటి మణి తదితరులు ఉన్నారు.

బెల్టుషాపుపై పోలీసుల దాడి

రఘునాథపల్లి: మండలంలోని కుర్చపల్లిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్టు షాపుపై గురువారం దాడి చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ తెలిపారు. గ్రామంలోని కిరాణం షాపులో ఆకస్మికంగా దాడులు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. షాపు యజమాని దేవసాని శ్రీహరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. మండలంలో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

కుక్కల దాడిలో దూడకు గాయాలు

తరిగొప్పుల: కుక్కలు దాడి చేయడంలో దూడ తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని బొంతగట్టునాగారంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు ఇరుమళ్ల యాదగిరికి చెందిన పశువుల పాకపై కుక్కలు దాడి చేసి అక్కడున్న దూడను తీవ్రంగా గాయపరిచాయి. కుక్కల బెడదను అరికట్టాలని కోరారు.

కెమిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రవీందర్ మృతి

జనగామ రూరల్: కెమిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బుక్క రవీందర్ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. కొన్నిరోజులుగా ఆయన అస్వస్థతకు గురై హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. గత మూడు దశాబ్దాలుగా కెమిస్ట్ అసోసియేషన్‌కు ఎనలేని సేవ చేశారని పలువురు కొనియాడారు. ఆయన మృతికి అసోషియోషన్ కార్యదర్శి దేవరాజ్, ఐఎంఏ నాయకులు లవకుమార్, దోర్నాల వెంకటేశ్వర్లు సంతాపం ప్రకటించారు.

ఎండవేడిని తాళలేక గేదె మృతి



చిల్పూరు : మండలంలోని కృష్ణాజీగూడెంలో సాదం శ్రావణికి చెందిన పాడి గేదె గురువారం మధ్యాహ్నం ఎండవేడిని తాళలేక మృతి చెందింది. రోజు మాదిరిగానే మేతకు వదలగా మేత మేస్తూ ఒక్కసారిగా కింద పడిపోయింది. కాగా చుట్టు పక్కల రైతుల సాయంతో వెళ్లి చూడగా అప్పటికే గేదె మృతిచెంది కనిపించింది. వడ దెబ్బతోనే మృతి చెందినట్లు పశువైద్యాధికారి తెలిపారు. ఇటీవలే అప్పు చేసి రూ.1.10 లక్షలతో గేదెను కొనుగోలు చేసినట్లు శ్రావణి రోదిస్తూ తెలిపింది.

రేషన్ బియ్యం పట్టివేత

చిల్పూరు : మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన పత్రి ప్రభాకర్, మోటం రాజశేఖర్‌లు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు. స్థానిక ఎస్సై, టాస్క్‌ఫోర్స్ పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ప్రభాకర్, రాజశేఖర్ రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి గ్రామ సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో నిల్వ చేసేవారు. బుధవారం తెల్లవారుజామున డీసీఎంలో 150 క్వింటాళ్ల బియ్యం లోడ్ చేసుకుని వెళ్తుండగా పక్కా సమాచారం మేరకు దాడి చేసి డీసీఎంతో పాటు బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరిపై కేసు నమోదు చేయడంతో పాటు బియ్యాన్ని గోదాంకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.